# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.01.08-2018.

# విజయవాడ నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "వనం మనం"

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వనం మనం" కార్యక్రమాన్ని పురస్కరించుకుని నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుచేయడానికి పచ్చదనం, సుందరీకరణలో భాగంగా గత రెండు వారాలుగా విజయవాడ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అధికారులు మరియు సిబ్బంది కలసి గడచిన రెండు వారాలుగా (ది.31.07.2018 వరకు) 13011 మొక్కలను అన్ని పోలీస్‌స్టేషన్ల ప్రాంగణాల్లో మరియు రహదారులకు ఇరువైపుల, ఖాళీ ప్రదేశాలు, పాఠశాలలు మరియు కళాశాల ప్రాంగణాలు, ఇతర ప్రదేశాల్లో వివిధ వృక్ష జాతులకు చెందిన మొక్కలను నాటడం జరిగింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సమాజంలో యువత, ప్రజలు మరియు వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వాములను చేస్తూ ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతోంది. క్లీన్ అండ్ గ్రీన్ ఎన్విరాన్ మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ కొడాలి సుభాచంద్రబోస్ గారు ఈ కార్యక్రమానికి తోడ్పాటునందిస్తున్నారు.

ఈ నేపథ్యంలో వనం మనం కార్యక్రమంలో భాగంగా ది.01.08.2018న గన్నవరం మండలంలోని ముస్తాబాద రోడ్డులో పేటచెరువు కాలువగట్టు వెంబడి విజయవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ముందుగా వనం మనం కార్యక్రమంలో భాగస్వాములైన గ్రామ పెద్దలకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఆశీసులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం మనం కార్యక్రమంలో రాష్ట్రంలో 13 జిల్లాల పోలీసులను భాగస్వాములను చేస్తూ 10 వేల మొక్కలు నాటే విధంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విజయవాడ పోలీస్ శాఖ ఇప్పటికే 13 వేలకు పైచిలుకు మొక్కలకు నాటడం ద్వారా అనుకున్న గడువులోగానే టార్గెట్ పూర్తి చేయడం జరిగిందని పేర్కొంటూ ఇందుకు కారణమైన హోంగార్డ్, పోలీస్ కానిస్టేబుల్ స్థాయి నుండి పోలీస్ ఉన్నతాధికారుల వరకు అభినందనలు తెలియజేశారు. మానవ మనుగడలో ప్రస్తుతం వనాలు అంతరించిపోవడం కారణంగా ఆక్సిజన్ స్థాయి తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వరదలు, అనారోగ్యం భారినపడటం, ప్రకృతి విపత్తులు తదితర అనేక ఉపద్రవాలు సంభవిస్తున్నాయి వివరిస్తూ మానవ మనుగడలో చెట్ల యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా వాటిని సంరక్షించే భాధ్యతలు తీసుకున్నప్పుడే అవి పెరిగి పెద్దవవుతాయని తెలియజేశారు. పిల్లలు నాటిన మొక్కలు వారికంటే వేగంగా ఎదిగి భావి తరాలకు మేలు చేస్తాయని తెలియజేశారు.

తోడ్పాటుతో నగరంలో వనం మనం సహకారంతో ఈ సందర్భంగా సౌజన్యమిత్ర ఆధ్వర్యంలో ప్రదర్శించిన కుండీల్లో ఆకుకూరల పెంపకం ప్రత్యేకతను సంతరించుకుందని వారిని అభినందించడంతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ముస్తాబాద ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు నవభారత్ స్కూల్‌కు చెందిన విద్యార్థులను మరియు గ్రామస్థులను ప్రత్యేకంగా పోలీస్ కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి-1 డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్ -2 ఇన్‌ఛార్జ్ డిసిపి శ్రీ నవాబ్‌జాన్ మరియు విజయవాడ పోలీస్ శాఖలో క్రైం, ట్రాఫిక్, శాంతి భద్రతలు, ఆర్మ్‌డ్ రిజర్వ్ మరియు ఇతర ప్రత్యేక విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

అలాగే సహకార సంఘం అధ్యక్షులు శ్రీ మాచినేని బాబు, సౌజన్యమిత్ర సిస్టమ్స్ శ్రీ ఎన్.వి.రాఘవరావు, శ్రీమతి కవిత, జడ్‌పిటిసి శ్రీమతి మరీదు లక్ష్మిదుర్గ, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు నవభారత్ స్కూల్‌కు చెందిన అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

---xx---